బ్యాంకు బంగారం భద్రతపై ఖాతాదారుల్లో ఆందోళన

కోట, జూలై 30 ప్రభాతవార్త : ఇళ్లలో బంగారం, నగదు దాచుకోవాలంటే దొంగల భయం. బ్యాంకుల్లోనే లాకర్లలో దాచుకుందామంటే బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి అగ్నిప్రమాదాలు జరుగుతుండటంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. కోట మండలం విద్యానగర్‌లోని యూనియన్ బ్యాంకులో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. తమ బంగారు ఆభరణాలకు ఎక్కడ భద్రత ఉందని ఆందోళనకు గురయ్యారు. అప్పటికే బ్యాంకులో కొన్ని డాక్యుమెంట్లు, ఫైళ్లు, కంప్యూటర్లు పూర్తిగా అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. తమ బంగారం ఎలా ఉందో అని తెలుసు కోవడానికి కొందరు ఖాతాదారులు బ్యాంకు వద్దకు చేరుకున్నారు. అయితే అగ్నికీలలు లాకర్ గది వరకు వెళ్లకపోవడంతో ఖాతాదారులు, బ్యాంకు ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. అదే అగ్ని ప్రమాదం అర్ధరాత్రిపైన జరిగి ఉంటే ప్రమాదం తీవ్రత మరో విధంగా ఉండేదని ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో అటు బ్యాంకు అధికారులు, ఇటు విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో జరగలేదు : ఏడీ వరప్రసాద్‌రెడ్డి

కోట మండలం విద్యానగర్‌లోని యూనియన్ బ్యాంకులో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంఘటనపై సబ్‌స్టేషన్ ఏడి వరప్రసాద్‌రెడ్డి 'ప్రభాతవార్త'తో మంగళవారం మాట్లాడారు. యూనియన్ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయని బ్యాంకు మేనేజర్ ప్రేమకుమార్ ఆరోపించడంపై ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఏడీ వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడం వాస్తవం కాదన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, మీటర్లు సక్రమంగా ఉన్నాయని చెప్పారు. అయితే ప్రజలు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు ంటాయని, దీంతో మనుషులతో పాటు మూగజీవాలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉంటూ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని ఏడీ వరప్రసాద్‌రెడ్డి అన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కమనీయం...కార్తీకేయుని తెప్పోత్సవం

-పులకించిన భక్తజనం

నారద పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తున్న కార్తీకేయుడు

శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి బాబుఅగ్రహారం వద్ద ఉన్న నారదపుష్కరిణిలో నిర్వహించిన తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది. సాధారణంగా ఉత్సవాల్లో బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. అయితే దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులతో బాణసంచాను నిషేధించారు. దాంతో తెప్పోత్సవం పేలవంగా సాగుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఉత్సవాల్లో మహాశివరాత్రికి, ఆడికృత్తికకు నారదపుష్కరిణిలో తెప్పోత్స వం నిర్వహించటం ఆనవాయితి. కోనేరులో నీరు తక్కువగా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకు న్నారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్, పర్యవేక్షణలో వేదపండితులు వేదమంత్రాల్ని వేదమంత్రాల్ని పఠిస్తుండగా తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది. ఆలయం నుంచి చక్కటి అలంకారాలతో స్వామి అమ్మవార్లను బొయిలు మోసుకుంటూ నారదపుష్కరిణికి చేర్చారు. ఆలయ ఇఓ ఎన్‌వియస్ ఎన్ మూర్తి సారధ్యంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ లోకేష్‌రెడ్డి వారి సిబ్బంది చొరవతో కార్యక్రమాలను నిర్వహించారు.

చక్కటి బందోబస్తు:

ఇక్కడి ఉత్సవాలకు సంబంధించి డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, అర్బన్ సిఐ నరసింహారావు లు వారి సిబ్బంది చక్కగా బందోబస్తును నిర్వహించారు. కోనేరులో తెప్పలు తిరుగుతుంటే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్తగా పోలీసులు నిఘా కన్ను ఏర్పాటు చేశారు. ప్రధాన ఉత్సవాలు విజయవంతం కావటానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయని అందరికి ధన్యవాదాలు తెలిపారు.

పుట్‌పాత్‌లు ఆక్రమిస్తే ఉపేక్షించం

-ట్రాఫిక్ పోలీసులు నిరంతరంను ట్రాఫిక్‌ను నియంత్రించాలి-ఆకస్మిక తనిఖీల్లో ఎస్పీ లంకెల

తిరుపతిటౌన్, జులై 30ప్రభాతవార్త: యాత్రస్థలం తిరుపతినగరంలో పాదచారులకు సౌకర్యంగా ఉన్న పుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమించుకుంటే ఉపేక్షించబోమని తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హెచ్చరించారు. నగరంలోని రోడ్లపై వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ పోలీసులు నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్‌ను నియంత్రించాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలను నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం తిరుపతినగరంలో ట్రాఫిక్ పోలీసుల పనితీరు, ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, రద్దీని నియంత్రించడం తదితర వాటిపై సుడిగాలి పర్యటన, ఆకస్మిక తనిఖీలు చేశారు. ట్రాఫిక్ డిఎస్పీ రమణరావుతో కలసి నగరంలోని పూర్ణకుంభం ,సెంట్రల్‌పార్కు, ట్రాఫిక్ సిగ్నల్‌పాయింటల్లను ఎస్పీ తనిఖీ చేసి ,విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సూచనలు చేశారు. ప్రజలు,వాహనదారులు రోడ్డుకడ్డంగా వాహనాలు పార్కింగ్ చేయరాదని, నిర్దేశిత ప్రాంతాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. వాహనదారుల వన్‌వే మార్గాల్లో ఎదురుగా వెళ్లకూడదన్నారు. మద్యంసేవించి వాహనాలను నడిపే వారు మొదటిసారి పట్టుబడితే జరిమానా విధిస్తామని, రెండవసారి దొరికితే జరిమానాతోబాటు జైలుశిక్ష పడుతుంద న్నారు. నగరంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహనదారులకు అవగాహన కలిగించాలన్నారు.

ట్రాఫిక్ పోలీసుల సంక్షేమానికి తొలిప్రాధాన్యత:

తిరుపతి జిల్లాకేంద్రం తిరుపతి నగరంలో పెరిగిన వాహనాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల సంక్షేమానికి తొలిప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ట్రాఫిక్ పాయింట్లలో విధులు నిర్వహించే పోలీసులకు అవసరమైన 120 ట్రాఫిక్ హెల్మట్స్, రేడియం జాకెట్స్, వైట్‌కౌబాయ్‌క్యాప్స్, 30 బ్యాటన్ల వితరణ చేశారు. మంగళవారం ఉదయం తిరుపతి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పిఎఫ్ఐ తిరుమల స్టీల్ జనరల్‌మేనేజర్ పెంచలయ్య,రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, తిరుపతి బంగారు వ్యాపారుల అసోషియేషన్ తరపున సత్యనారాయణ కలసి వీటిని ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. మనపై ఆధారపడిన మనకుటుంబం కోసం ఒక్కక్షణం ఆలోచన చేసి,చిన్నజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులకు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వాటిని ఎస్పీ సుబ్బరాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కులశేఖర్, ట్రాఫిక్ డిఎస్పీ రమణకుమార్, తిరుమల స్టీల్ ఎఎస్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ట్రాపిక్ సిఐలు చిన్నపెద్దయ్య, జయనాయక్ ,ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్లను సకాలంలో అందించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కార్పొరేషన్, జులై 30 ప్రభాతవార్త : రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భూములు, స్థలాలు, ఇళ్లు తదితర ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిబంధనల మేరకు మాత్రమే సకాలంలో నాణ్యతగా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తిరుపతి జిల్లాలోని జిల్లా రిజిస్ట్రార్, 16 మంది ఉప రిజిస్ట్రార్లతో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భూములు, స్థలాలు, ఇళ్ళు తదితర ఆస్తుల్ని నిబంధనల మేరకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. అన్ని ఉప రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రికార్డుల భద్రత పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రీ హోల్డ్ భూముల మొత్తం విస్తీర్ణం, డీ నోటిఫైడ్ విస్తీర్ణం, రిజిస్ట్రేషన్ చేయబడిన వివరాలపై సమీక్షిస్తూ నిబంధనలు ఉల్లంఘనలు ఉండరాదని, ప్రజా సేవలు నాణ్యతగా సకాలంలో అందించాలని అన్నారు. అలాగే రీ సర్వే గ్రామాల భూములు రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేసారు. ఈ సమీక్షా సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ, తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ అధికారి శ్రీ రామ్ కుమార్, జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

సిఎం ఇలాఖాలో వైఎస్సార్సీకి ఝలక్!

- పార్టీకి గుడ్‌బై కొట్టనున్న పలువురు ఎంపిటిసిలు.. సర్పంచులు !
- కుదిరితే కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు సైతం... నేడు సిఎం చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిక ..?

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్సీకి ఆ పార్టీ నేతలు ఝలక్ ఇవ్వబోతున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు నియోజకవర్గంలోని పలువురు వైఎస్సార్సీకి చెందిన ఎంపిటిసిసభ్యులు, సర్పంచులు అంగీకరించారని సమాచారం. ఈ నేపథ్యంలో వీరు బుధవారం ఉండవల్లిలో సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అధికార పార్టీ నేతలతో వైఎస్సార్సీ నేతలు జరుపుతున్న చర్చలు సఫలమైతే కుప్పం మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కూడా తెదేపాలో చేరే అవకాశాలు లేకపోలేదు. అలా కుదరని పక్షంలో మరో నాలుగైదు రోజుల్లో పలువురు కౌన్సిలర్లు తెదేపాలో చేరడం ఖాయమేనని సమాచారం. 2021లో అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం పంచాయతీ, పరిషత్ ఎన్నికలను నిర్వహించింది. నియోజకవర్గంలో 89 పంచాయతీలు, 68 ఎంపిటిసి సెగ్మెంట్లకు ఎన్నికలు జరిగాయి. అయితే ఆ ఎన్నికలను అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా బహిష్కరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ ఎన్నికల్లో పోటీ లేకపోవడంతో వైఎస్సార్సీ కుప్పం నియోజకవర్గంలో అధిక స్థానాలు దక్కించుకుంది. తెలుగుదేశం పార్టీ ఎన్నికలు బహిష్కరించినా అప్పట్లో కుప్పం, గుడుపల్లె, రామకుప్పం, శాంతిపురం మండలాల్లో తెదేపా సర్పంచులు పదిహేను పంచాయతీల్లో విజయం సాధించారు. అలాగే ఎంపిటిసి సెగ్మెంట్లలో 68కు గాను పోటీ చేయకున్నా నాలుగు సెగ్మెంట్లలో దేశం ఎంపిటిసిలు గెలిచారు. ఇదిలా ఉండగా వైఎస్సార్సీ పాలనలో ఎంపికైన సర్పంచులు, ఎంపిటిసిలు పలువురు నిరాశ, నిస్పృహలో ఉన్నారు. ఓ పక్క పంచాయతీలకు వచ్చిన నిధులను వైఎస్సార్సీ ప్రభుత్వం దారి మళ్లించడంతో సర్పంచులు మింగలేక కక్కలేక అనే స్థితికి చేరారు. ఇక ఎంపిటిసిలు ఉత్సవ మూర్తుల్లా మారారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వైకాపా కన్వీనర్లు, ఎంపిపిలు, కొంతమంది ద్వితీయ శ్రేణినేతల హవా కొనసాగిందే తప్ప తమకు తగు గుర్తింపు లేకుండా పోయిందని ఆ పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు పలువురు బహిరంగంగానే పేర్కొనేవారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీఘనవిజయం సాధించడంతో పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మరోమారు బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇటీవలే పంచాయతీల అభివృద్ధికి మైనర్ పంచాయతీలకు 1కోటి, మేజర్ పంచాయతీకు 2కోట్ల వంతున నిధులు సైతం మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో వైకాపాకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు పలువురు దేశంలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

కుదిరితే కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు సైతం :

ఇదిలా ఉండగా2021 నవంబర్‌లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి వైకాపా ప్రభుత్వం అన్ని అస్త్రశస్త్రాలు ప్రయోగించి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న విషయం విదితమే. కుప్పం మున్సిపల్ పరిధిలో 25వార్డులకు గాను 19వార్డులు వైకాపా గెలవగా అధికార పార్టీని ఎదుర్కొడ్డి దేశం కౌన్సిలర్లు 6 వార్డుల్లో గెలిచారు. మరో మూడు, నాలుగు వార్డులను యాభై,వందలోపు ఓట్లతో కోల్పోయింది. కాగా ఇప్పుడు తెదేపా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్‌తో సహా పలువురు కౌన్సిలర్లు తెదేపాలో చేరాలని ప్రయత్నాలు చేశారు ఇటీవలే. అయితే ఆ ప్రయత్నాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో పలువురు వైకాపా కౌన్సిలర్లు తెదేపా ముఖ్య నేతలతో 'టచ్'లోకి వచ్చి తాము పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు పేర్కొన్నట్లు సమాచారం. వీరి చర్చలు ఫలిస్తే బుధవారం పలువురు వైకాపా కౌన్సిలర్లు కూడా సిఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో తెదేపాలో చేరే అవకాశాలు ఉన్నాయి.

రండి...చేరండి!

మీ ఆధార్,ఫోటో ఇస్తే చాలంటున్న ఇన్‌ఛార్జిలు
-జనసేనలో గ్రూప్ రాజకీయాలతో
తిరుపతిలో మందకొడిగా సభ్యత్వనమోదు

ప్రభాతవార్త-తిరుపతిటౌన్

జనసేనపార్టీ అధికార ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుపతి నియోజక వర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు అంతంతమాత్రంగానే ఉందనేది తెలుస్తోంది. ఆ పార్టీలో తొలినుండి తిరుపతి నియోజకవర్గంలో కొందరు నేతల మధ్య వర్గపోరు, ఆధిపత్యపోరు సాగుతుండటంతో కీలకమైన ఎమ్మెల్యే అందరినీ కలుపుకెళ్లడంలో విఫలమయ్యారనే ఆరోపణలు జనసేనానిల నుండి వినిపిస్తోంది. తొలినుండి తిరుపతిలో ఆ పార్టీ ఇన్‌ఛార్జిలుగా డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి మరికొందరు కీలకం. అయితే సార్వత్రిక ఎన్నికలసమయంలో చిత్తూరు నుండి వైసిపి వీడిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును తిరుపతికి తీసుకురావడం, ఇక్కడ పోటీచేయించడం జరిగిపోయాయి. దీన్ని తీవ్రంగా స్థానిక బలిజ సామాజిక వర్గనేతలు వ్యతిరేకించారు. అయితే బలమైన ఓటుబ్యాంకున్న టిడిపి కూటమిలో జనసేన భాగస్వామ్యం కావడం, ఇక్కడ ఆరణి ఎమ్మెల్యేగా పోటీ అనివార్యం కావడంతో అందరూ కలసి గెలిపించారు. గెలిచిన తరువాత వైసిపిలో కీలకంగా ఉన్న వారికే ప్రాధాన్యత నిస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఈ సమయంలో జనసేన పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం సిట్టింగ్ ఎమ్మెల్యేకి తలనొప్పిగా తయారైంది. ఈనెల 18వతేదీ నుండి 28వరకు జోరుగా సాగాల్సిన సభ్యత్వనమోదు మందకొడిగా సాగి లక్ష్యాన్ని చేరుకోలేదు.తిరుపతిలో 50 డివిజన్లలో డివిజన్‌కు 200మంది సభ్యత్వం చేయించాలని నిర్ణయించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నియోజకవర్గంలో 10వేలమందిని చేర్చాలని టార్గెట్. అయితే ఆయా డివిజన్ ఇన్‌ఛార్జిలు ఇప్పటికీ సభ్యత్వనమోదుకు తంటాలు పడుతున్నారు. ఆ పార్టీ 500 రూపాయలు సభ్యత్వనమోదు చేయాలి. కానీ ప్రజల నుండి ,యువత, కార్యకర్తల నుండి స్పందనలేకపోవడంతో ఇన్‌ఛార్జిలు తెలిసిన వాళ్ళను, బంధువులను, స్నేహితులను. టిడిపి అభిమానులను అడుక్కుంటూ ఆధార్‌కార్డు, ఫోటో ఇస్తే చాలని వల వేస్తున్నారు. అయితే జనసైనికుల్లో మాత్రం సభ్యత్వనమోదు పూర్తికాకపోవడంతో ఆగస్టు 5వరకు టార్గెట్ ఎలా చేయాలనేది తలలుపట్టుకుంటున్నారు. మరీ దీనిపై సిట్టింగ్ ఎమ్మెల్యే పాత్ర కీలకం ఎంతవరకు పనిచేస్తాదనేది చర్చనీయాంశంగా మారింది, టిడిపి సభ్యత్వనమోదు 100 రూపాయలే. లక్షసభ్యత్వాలు చేయాలనేది ఆ పార్టీ టార్గెట్.అయితే బొటాబొటీగా గతంలో 60వేలలోపు సభ్యత్వ నమోదు నమోదైందని తెలుగుతమ్ముళ్ళ సమాచారం. మరీ మన ఎమ్మెల్యే 14వేలమంది క్రియాశీలక సభ్యత్వం పూర్తయిందని ఎమ్మెల్యే ప్రకటన వెనుక ఆంతర్యమేమిటో కొసమెరుపు.

చిల్లకూరులో సామాజిక తనిఖీపై ప్రజా వేదిక

రికార్డులు తనిఖీ చేస్తున్న ద్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్

చిల్లకూరు, జులై 30 ప్రభాతవార్త : చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం 16 విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు చేపట్టడం జరిగింది. అయితే సంవత్సరం కాల పరిమితిలో 30 గ్రామ పంచాయతీలో జరిగిన పనులపై ద్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో రికార్డులు తనిఖీలు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో 30 గ్రామ పంచాయితీలకు సంబంధించి ఆ డేటు నిర్వహించడం జరిగిందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కొన్ని గ్రామాల్లో చేసిన పనులలో కొలతల విషయాల్లో అవతవకలు జరిగాయని అదే విధంగా కొన్ని గ్రామాల్లో ఎలాంటి పనులు చేయకుండానే లక్షల్లో నగదును వరగలి తూర్పు కనుపూరు, బల్లవోలు మరికొన్ని గ్రామాల్లో నగదు డ్రా చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రోజు వారి హాజరు పట్టకలో చనిపోయన వారి పేర్లు కూడా నమోదు చేసి నగదు డ్రా చేస్తున్నారని గుర్తించి పనులు విషయంలో అవకతవకలు జరిగినటువంటి తమ్మిన పట్నం, వరగలి, కలవకొండ, పిసిపాలెం, పొన్నవోలు, తణుకుమాల అన్నంబాక, వల్లిపేడు, బల్లవోలు, చెడిమాల, కడివేడు, భోదనం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం జరిగిందన్నారు. అదే విధంగా జేఈలు దొరసానమ్మ, మల్లికార్జున రావు, టిఏలు దేవి భాస్కర్, కే. కృష్ణయ్య, డి. శ్రీనివాసులు, బిఎఫ్‌టిలు సాంబశివరావు, శ్రీనివాసులును సస్పెండ్ చేస్తున్నామన్నారు. ఒక లక్ష ఇరవై ఎనిమిది వేల రూపాయిలు వివిధ గ్రామాల్లో పెనాల్టీ వేయడం జరిగిందన్నారు. అదే విధంగా 93000 నగదు విషయంలో పనులు జరగాల్సి ఉందని జరిగిన వెంటనే ఈ నగదు డ్రా చేసుకోవచ్చని వారు తెలిపారు. గ్రామాల్లో జాబ్ కార్డులు చాలా మందికి ఇంకా ఇవ్వలేదని పద్ధతి మార్చుకొని పనిచేయాల న్నారు. సమస్య కూడా ఎక్కువగా ఉందన్నారు. ద్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ఏపిడి వరప్రసాద్, క్వాలిటీ కంట్రోల్ డిఇ వేణుగోపాల్, ఎంపిడిఓ భానుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, ఎస్‌టిఎం కునయా ఎస్ఆర్పి రవి, ఏపివో గిరి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రసాద్

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రసాద్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి జిల్లాలో తమ బ్యాంకు సేవలను వివరించారు.

పార్కు పరిశుభ్రంగా వుంచడానికి పనులు : కమీషనర్

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరధిలోని మిట్టూరు మునస్వామినాయుడు మున్సిపల్ పార్కులో నిర్దేశిత పనులు వేగవంతంగా పూర్తి చేసి పార్కును పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ మంగళవారం మునస్వామినాయుడు పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పార్కులో ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, ప్రహరీ, వాకింగ్ ట్రాక్ తదితరాలను ఆమె పరిశీలించారు.పార్కు పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలని ప్రజారోగ్య విభాగం అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ రమణ, ఎంఇ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ అమరనాథరెడ్డి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు : ఎంపీ దగ్గుమళ్ళ

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాతల సంక్షేమం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదం తెలిపిన సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రస్తుతం రైతుల ముఖంలో చిరునవ్వు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో రైతు పాసు పుస్తకాల నమునాను విడుదల చేయడం హర్షనీయమని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో...

రెండేళ్ళ చిన్నారి శరణ్‌కు స్థానం

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: చిత్తూరు నగరానికి చెందిన రెండేళ్ళ చిన్నారి శరణ్ ఇటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. చిత్తూరు కొంగారెడ్డిపల్లిలో నివాసం వుంటున్న స్వరూప్, ప్రియాంక దంపతుల కుమారుడైన రెండేళ్ళ శరణ్ 1సంవత్సరం 9నెలల వయసులో వున్న సమయంలో 50 మీటర్ల పరుగు పందెను 28 సెకన్లలో పూర్తి చేసి గతంలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో వున్న రికార్డును అధికమించాడు. ఈ వీడియోను చిన్నారి శరణ్ తల్లిదండ్రులు స్వరూప్, ప్రియాంకలు రికార్డ్ చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి దరఖాస్తు పంపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ శరణ్ రికార్డును నమోదు చేసి అందుకు సంబంధించిన ధృవపత్రంను శరణ్ తల్లిదండ్రులకు పంపారు.

చోరి కేసులో నలుగురు నిందితులు అరెస్టు

శ్రీరంగరాజపురం, జులై 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆరిమాకులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన చోరికి సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజకుళ్లాయప్ప మంగళవారం తెలిపారు. ఎస్ఐ రాజకుళ్లాయప్ప వెల్లడించిన వివరాల మేరకు గత నెల జూన్ 5వ తేదీ రాత్రి పాఠశాలలో 24 సీలింగ్ ఫ్యాన్లు, రెండు గ్యాస్ సిలెండర్లు దొంగతనం జరిగాయి. ఈ మేరకు పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులకు మంగళవారం మెదవాడ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ఆటోలో గోపి, నాగరాజు, మురళీ, జ్యోతిలు ఫ్యాన్లు, సిలెండర్లు తరలిస్తుండటంతో అనుమానంతో వీరిని ప్రశ్నించారు. పోలీసుల విచారణలో తాము ఆరిమాకుల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఫ్యాన్లు, గ్యాస్ సిలెండర్లు దొంగతనం చేశారని అంగీకరించడంతోవీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాజకుళ్ళాయప్ప తెలిపారు.

ఆగస్టు 5వరకు జనసేన సభ్యత్వ నమోదు పొడిగింపు

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: జనసేన క్రీయాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జనసేన పార్టీ నాయకురాలు ఆరణి కవిత పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధిష్టానం ఇచ్చిన గడువు మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ముగిసిందని అయితే అత్యధికులు జనసేన సభ్యత్వం కోసం విన్నపం చేయడంతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళడం జరిగిందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కోసం ఒక ఫోటో, రూ.500, ఆధార్ కార్డు, నామిని పేరును దరఖాస్తుతో పాటు పొందుపరచి ఇవ్వాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పూర్ణ, రవి, కిషోర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి

-పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

కాణిపాకం, జూలై 30 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలల్లో చదివే విదా ర్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. మంగళవారం కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందరి ్శంచారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి పరిశీలించి విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి స్థానిక నాయకులతో కలసి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ ఎం.లత, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త : కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు మంగళవారం కడ కార్యాలయంలో 12 ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగ నియా మకాలకు సంబంధించి అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కడ పరిధిలో మొత్తం 19 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయగాతగిన అర్హతలు ఉండి ఉద్యోగాలు రాని యువత నిరాశ చెందవద్దని, మున్ముందు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ డైరెక్టర్ పేర్కొన్నారు.

వందశాతం పారిశుద్ధ్యంకు ప్రణాళిక :కమీషనర్

కుప్పం, జూలై 30 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధిలో వందశాతం పారిశుద్ధ్య పనులు చేయుటకుగాను ప్రణాళికలు రూపొందించినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ప్రతి రోజూ రాత్రి రెండు ట్రాక్టర్లు, ఉదయం ఐదు గంటలనుంచి 11 ట్రాక్టర్లు, 9 ఇ- ఆటోలు, 3పుష్ కార్ట్‌లతో చెత్త సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు తమ ఇళ్ల వద్దకే వచ్చే చెత్త బండిలోనే చెత్తను వేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ మేరకు ప్రజలకు తగు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మెప్మాసిబ్బందికి సైతం సూచనలు ఇచ్చారు. ప్రజలు పట్టణాన్ని సుందరంగా ఉంచేందుకు తమవంతు సహకరించాలని కోరారు. అలాగే మంచినీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఇతర సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనకు 9849901049కు సమాచారం అందించాలని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

వందశాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి

కుప్పంరూరల్,జూలై 30 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధిలోని 12 సచివాలయాల పరిధిలో ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆగస్టు 1న లబ్దిదారులకు వ ందశాతం అందజేసేందుకు కృషి చేయా లని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కోరారు. మం గళవారం స్థానిక మండల కార్యాల యంలో ఎంపిడిఒ ఖాదర్ బాషాతో కలసి మున్సిపల్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశవర్కర్లతో పెన్షన్ల పంపిణీపై నిర్వహించారు. లబ్దిదారులు కూడా ఒకటో తేదీనే అందుబాటులో ఉండి పెన్షన్లు తీసుకోవాలని కోరారు.

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట భద్రత

– కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, జులై 30 ప్రభాతవార్త: ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట భద్రత వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్‌ను మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ తనిఖీ చేశారు. జులై మాసపు తనిఖీలో భాగంగా ఇవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ సిసి కెమెరాల నిఘాతో ఇవిఎం గోడౌన్ పటిష్ట భద్రతలో వుండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధుల తరపున అట్లూరి శ్రీనివాసులు(బిజెపి),

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

హుండీ లెక్కింపు ద్వారా రూ. 45వేలు ఆదాయం

చౌడేపల్లి, జూలై 30 ప్రభాతవార్త : స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వల్లీదేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్య స్వామికి సంబంధించిన హుండీ లెక్కింపు ద్వారా రూ. 45, 118లు ఆదాయంగా సమకూరి నట్లు పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఇఓ కమలాకర్ తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు, కుమారస్వామి, మహేష్‌స్వామి, దేవాదాయశాఖ ధర్మాదాయశాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

89 మందికి కుష్టు అనుమానితులకు పరీక్షలు

రొంపిచెర్ల,జూలై30 ప్రభాతవార్త :

మండల పరిధిలో లెప్రసీ కేసుల గుర్తింపు సర్వేలో భాగంగా మండలంలో గుర్తించబడిన కుష్టు అనుమాన కేసులను 89 మందికి మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరా ్ధరణ పరీక్షలు నిర్వహిం చారు. ఈసందర్భంగా ఇద్దరిని గుర్తించారు. అనం తరం పిహెచ్‌సీ డాక్టర్ వినయ్,సదుం డివిజన్ డీపీఎంఓ దేవదాసులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది సూక్ష్మ క్రిమి వలన కలుగుతుందని చెప్పారు. ఇది ఒకరి నుంచి మరోకరికి వ్యాపిస్తుంద న్నారు. ఈ వ్యాధిని ఎంత తొందరగా గుర్తిస్తే వారికి అంగవైకల్యం కలగకుండా కాపాడుకోవచ్చు నన్నారు.ఎల్తైఎడ్యుకేటర్‌రాజేశ్వరి,సీహెచ్ఓ కాంతమ్మ, ఎంపీహెచ్ఎస్ పంకజ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పుష్పపల్లకి సేవ

తవణంపల్లె, జూలై 30 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభువనేశ్వర కుమారస్వామి ఆలయంలో జరిగిన ఆడికృత్తిక ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారికి పుష్పపల్లకిసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు పలు రకాల పూజాధి కార్యక్ర మాలు, కావడి చెల్లింపులు నిర్వహించారు. అలాగే రాత్రి గ్రామంలో స్వామి, అమ్మవార్లకు పుష్పపల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు నిర్వహకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్‌స్వామి, అరగొండ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

కాణిపాకం, జూలై 30 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో ఆడికృత్తిక పండుగ సందర్భంగా సోమవారం రాత్రి గణనాధునికి గ్రామోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన వాయవం దలార్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు పగలు మంగళవాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర వ్హించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన స్పెక్టర్ విఘ్నేష్, ఉభయదారులు, వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

37 మందికి ఉచిత కంటి వైద్యపరీక్షలు

తవణంపల్లె, జూలై 30 ప్రభాతవార్త:

మండల కేంద్రం తవణంపల్లె పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన కంటి వైద్యశిబిరం ద్వారా 37 మందికి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అందత్వ నివారణ సంఘం సహకారంతో మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ టిఎస్.మోహన్‌వేలుల ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సా శిబిరాని ్న నిర్వహించారు. ఈసందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ హరి ప్రసాద్ 37 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించి క్యాటరాగ్ ఆపరేషన్‌ల కోసం ఏడు మందిని ఎంపిక చేశారు.

కుష్టువ్యాధిపై ఇంటింటి అవగాహన

పాలసముద్రం, జులై 30 ప్రభాతవార్త: పాలసముద్రం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకావేరిరాజపురం, కృష్ణజి మ్మాజి పురం పంచాయతీల్లోని ఆది ఆంధ్రవాడల్లో కుష్టువ్యాధిపై వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి అవగా హనసిర్వహించారు. అన్ని పిహెచ్‌సిల్లో కుష్టువ్యాధికి వైద్య ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్ మురళీకృష్ణ, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్థానిక సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

సూళ్లూరుపేటలో చేనేత కార్మిక సంఘం ధర్నా

సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో నెలకొని ఉన్న చేనేత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూళ్లూరుపేట చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నేతన్న నేస్తం పథకాన్ని 24 వేల నుంచి 36 వేలకు పెంచాలని డిమాంగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు మోదుగుల పార్థసారథి, ఎం.కృష్ణయ్య, ఎ.ఆనంద్, బాలయ్య, కృష్ణమూర్తి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సహకారం

– మాజీ ఎంపీ చింతా మోహన్

సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాతవార్త : అప్పుల ఊబిలో కూరుకుపోయి అంతంతమాత్రంగా అభివృద్ధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సహకారం అందిస్తుందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్ అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే విధంగా పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్ల పాటు ఎటువంటి అభివృద్ధి చేస్తుందో గమనించి అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిర్ణయాలను బట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చింతా మోహన్ తెలిపారు. ఇతర కార్యక్రమాలకు రుణాలు అందజేసిన దాఖలాల్లేవన్నారు. మభ్యపెట్టే ప్రకటనలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్లిష్టమైన ప్రణాళిక రూపొందించాలని చింతా మోహన్ కోరారు.

మల్లాంలో ఘనంగా ఆడికృత్తిక మహోత్సవ వేడుకలు

చిట్టమూరు, జూలై 30 ప్రభాతవార్త :

చిట్టమూరు మండలం మల్లాంలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీస్వయంభువు శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ఆడికృత్తిక మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి పాలాభిషేకాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నూటొక్క స్తంభాల కల్యాణ మండపంలో స్వామి అమనమవార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అష్టోత్తర కలశాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పయాగం, శాంతి కల్యాణం నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఆడికృత్తిక మహోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేష చందన, పుష్పాలంకరణ చేశారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా కిషోర్‌కుమార్

నాయుడుపేట, జూలై 30 ప్రభాతవార్త :

తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా నాయుడుపేట పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గూడూరు కిషోర్‌కుమార్ నియమితులయ్యారు. నాయుడుపేట పట్టణానికి చెందిన గూడూరు కిషోర్‌కుమార్ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తారని పలువురు ఆర్యవైశ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా గూడూరు కిషోర్‌కుమార్ నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సుబ్రమణ్య స్వామి పురవీధుల్లో ఊరేగింపు

వెంకటగిరి, జులై 30 ప్రభాతవార్త :

పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంతంలో వెలసిన షణ్ముఖ సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఘనంగా ఆడికృత్తిక వేడుకలు జరిగా యి. షణ్ముఖ సుబ్రమణ్య స్వామి విగ్రహాన్ని కోలాటా లు కేరళ వాయిద్యాల మధ్య పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. 108 కలిశాలను మహిళల తలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. శివలింగాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైభవంగా ఆడికృత్తిక వేడుకలు జరిగాయి.

రేపటి నుండి సీనియర్ మెన్ క్రికెట్ పోటీలు

వెంకటగిరి, జులై 30 ప్రభాతవార్త :

స్థానిక తారకరామా క్రీడాకాండములో ఆగస్టు నెల ఒకటో తేది నుండి 17వ తేది వరకు సౌత్ జోన్ ఏసిఏ సీనియర్ మెన్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్ జరుగుతాయని స్టేడియం మేనేజర్ చెంచు సుబ్రమణ్యం తెలిపారు. ఒకటో తేది నుండి మూడో తేది వరకు కడప చిత్తూరు, ఐదవ తేది నుంచి ఏడో తేది వరకు, అనంతపురం చిత్తూరు తొమ్మిదో తేది నుండి 11వ తేదీ వరకు, చిత్తూరు కర్నూలు 13వ తేది నుండి 15వ తేది వరకు, కడప, కర్నూలు మ్యాచ్ జరుగుతుందని వివరించారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

గూడూరు, జులై 30 ప్రభాతవార్త :

గూడూరు పట్టణంలోని వీర భద్రుని ఆలయంలో ప్రముఖ ఆడిటర్ డాక్టర్ కోట సునీల్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మురు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నమన్నారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమా నికి దాతలుగా డాక్టర్ కోట సునీల్ కుమార్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

మహిళలకు చీరలు పంపిణీ

గూడూరు, జులై 30 ప్రభాతవార్త :

గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్‌లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో ఎద్దు భాస్కర్ కుమా రుడు రంజిత్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారంతో సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జి. చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, రాము, కె.ఆర్.ఎం నక్క వెంకటేశ్వర్లు, కోట వెంకటేశ్వర్లు, కృష్ణ రెడ్డి, నాగరాజు, పోతిరెడ్డి పాల్గొన్నారు.

మీని గురుకులంలో శిక్షా సప్తాహ కార్యక్రమం

గూడూరు, జులై 30 ప్రభాతవార్త : గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలోని మినీ గురుకులం నందు గత వారం రోజులుగా శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పునాది అభ్యాసనా, సంఖ్యా శాస్త్రం, నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో జులై నెలలో జన్మించిన తొమ్మిది మంది విద్యార్థునులచే వారి జన్మదిన కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెచ్ఎం మేరీ ప్రియత, ఐటిడిఏ ఏఎం ఓ. శాంతి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య!

గూడూరు, జులై 30 ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గూడూరు మండల పరిధిలోని చంబడిపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు కర్లగుంట కొండయ్య (38) అనే వ్యక్తి మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో మంగళవారం పురుగుల మంది తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాలికపై వృద్ధుడు అత్యాచారయత్నం!

చిల్లకూరు, జులై 30 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎగువరాజుపాలెం గ్రామంలో ఒకటో తరగతి చదువుతున్న చిన్నారి బాలికపై అదే గ్రామానికి చెందిన ఏలూరు వెంకటయ్య అనే మృతుడు ఈ నెల 26వ తేది అత్యాచార యత్నం చేయడం జరిగింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో ఎస్ఐ సుధీర్ కుమార్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు ....

పట్టించుకోని ఎస్ఈబి-పోలీసులు ....

దొరవారిసత్రం జూలై 30 ప్రభాతవార్త ;

మండలంలోని ఏకొల్లు, వేణుంబాకం, వెదురుపట్టు, బూదూరు, ఉచ్చూరు,మీజూరు,తదితర గ్రామాల్లో కొంతమంది అక్రమార్కులు బెల్టుషాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్న సంబందిత ఎస్ఈబి-పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామీణ మహిళలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించడం వల్లన యువత ఎక్కువగా మద్యానికి భానిసౌతున్నారని ప్రజలు వాపోతున్నారు. బెల్టుషాపులను గ్రామాల్లో నిర్మిలించాలని మహి

పారిశుద్ధ్యంపై నిరంతరం పర్యవేక్షించాలి:ఎంపిడిఓ

తొట్టంబేడు, జూలై 30 ప్రభాతవార్త : గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శి ఐజాక్ ప్రవీణ్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది కలసి శుభ్రమైన తాగునీరు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలుతీసుకోవాలని ఎంపిడిఓ, ఈఓపిఆర్డీలు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం పంచాయతీ 2 సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించిన తర్వాత పిఆర్ వన్ యాప్‌లో రిజిస్టేషన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి అంకయ్య, పలువురు పంచాయతీ కార్యదర్శులు,పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడికృత్తిక మహోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 29,30 తేదీల్లో సుమారు 150మంది భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు భక్తులకు సేవలను అందించారు. ఆడికృత్తికను పురస్కరించుకుని ఈఏడాది రెండు రోజుల పాటు రావడంతో విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు మంచినీరు అందించారు. అలాగే నారదపుష్కరణిలో జరిగిన తెప్పోత్సవానికి కూడా పాల్గొని సేవలు అందించారు. కార్యాలయ కమిషనర్ టి.రమేష్‌బాబు పర్యవేక్షణలో జిల్లా శిక్షణ కమిషనర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యనిర్వాహక సహాయకమిషనర్ కోటేశ్వరరావు, యూత్ ఛైర్మన్ ఎస్‌కె.అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్ మాస్టర్లు ధనుష్, సుబ్రమణ్యం, రోవర్‌లీడర్లు మహేంద్ర, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'శుభ్ దిన్ భోజన్' కార్యక్రమం

నగరి, జూలై 30 ప్రభాతవార్త: శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పంలో శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కేకే నమఃశివాయం అనేదాత విరాళం ఇవ్వగా అందరికి పాఠశాలలో విందు భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీదేవి, నమఃశివాయం, ఎమ్మార్సీ ప్రధానోపాధ్యాయులు నమఃశివాయం, పీఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. దాతలకు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణస్వామి, చైర్మన్ భువనేశ్వరి, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేశమ్మ దేవాలయం

నగరి, జూలై 30 ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని నేత్ర ప్రధాయణి దేశమ్మ దేవాలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆడి నెల పూజలు అమ్మవారికి ప్రసిద్ధి కావడం అందులోను మంగళవారం అమ్మవారికి ప్రత్యేకం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో క్యూ కట్టారు. నగరి, పరిసర ప్రాంతాల్లోని భక్తులతో పాటు తమిళనాడు సరిహద్దు గ్రామాలకు చెందినభక్తులువివిధవాహనాల్లోఆలయానికి విచ్చేసి పొంగళ్లు పెట్టి అమ్మవారిని మొక్కులు తీర్చుకున్నారు.

అన్నదానం చేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్:
దేశమ్మ దేవాలయంలో వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. ఆయనను సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆహ్వానించగా అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. నూతన తాత్కాలిక కమిటీ వారు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలువురికి అన్నదానం చేశారు. ఆలయ కార్య నిర్వహణాధికారి రామచంద్రారెడ్డి, తాత్కాలిక కమిటీ సభ్యులు మురళి, వీకేఎస్ వాసు, మదన్‌కుమార్, వెంకటాచలం,సుబ్బరాయులు,నాయకులుకృష్ణారెడ్డి,జ్యోతినాయుడు, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈవో

నగరి, జూలై 30 ప్రభాతవార్త: మండలంలోని ఎం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనంను ఎంఈవో నమఃశివాయం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థుల హాజరు సంఖ్య ఎంత మంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తింటున్నారనే అంశాలను పరిశీలించారు. రోజువారి లెక్కలను ఎప్పటికప్పుడు చేయాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయులు గీతాకుమారి సూచించారు.

ఎస్వీయూ అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థుల బలి

-రాష్ట్ర ఉన్నత విద్యా శాఖకు తల్లిదండ్రుల ఆవేదన

తిరుపతి విద్య, జులై 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐసెట్ కౌన్సిలింగ్‌కు విద్యార్థులు అప్లోడ్ చేయాల్సిన మార్క్‌లిస్ట్ రాకపోవడంతో వారి జీవితాలను ఎస్వీయూ అధికారులు నాశనం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఎస్వియయ ఉన్నతాధికారులు సకాలంలో పరీక్షల ఫలితాలను విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో కూడా విద్యార్థులు నష్టపోని విధంగా ఈ ప్రాంతంలో విద్యార్థులు నష్టపోయి ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ ఉమ్మడి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ఉన్నత ర్యాంకులు సాధించి కూడా ఎస్వీయూనివర్శిటీ మార్క్‌లిస్ట్ విడుదల చేయకపోవడం సకాలంలో పరీక్ష ఫలితాలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

తిరుపతి విద్య, జులై 30 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఏపీఓఎస్ఎస్) ద్వారా 2024 -25 విద్యా సంవత్సరంనకు సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సారత్రిక విద్యా పీఠం సంచాలకులు వారు నోటీఫికేషన్ జారీ చేయడం జరిగింది. పదవ తరగతిలో చేరుటకు గాను 14 సంవత్సరాలు నిండిన వారికి, ఇంటర్మీడియట్ చేరుటకు గాను పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తులు చేసుకోవడానికి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఓపెన్ స్కూల్ జిఓ.వి.ఇన్ వెబ్ సైట్ నందు అవకాశం కల్పించబడింది.

ఎస్వీయూ స్టూడెంట్స్ మెస్‌ను పరిశీలించిన విసి

తిరుపతి విద్య, జులై 30 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏ హాస్టల్‌ను మంగళవారం ఇంచార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులను ఆహార పరిశుభ్రత, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. రైస్ నాణ్యత పెంచమని సంబంధిత నిర్వహకులను ఆదేశించారు. విద్యార్థుల కోరిక మేరకు ప్రతి డైనింగ్ టేబుల్ వద్ద మంచినీటి జగ్‌ను ఏర్పాటు చేయమని మెస్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. విద్యార్థులకు కల్పిస్తున్న భోజన వసతి పై సంతృప్తి వ్యక్తం చేశారు.

శ్రీహరిపురంలో శుభదిన్ కార్యక్రమం

విజయపురం, జూలై 30 ప్రభాతవార్త: మండలంలోని శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం శుభదిన్ కార్యక్రమంలో భాగంగా తిది భోజన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి చెంచురాజు ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులుజ్ఞానప్రసాద్,ఎంఈవోహరిప్రసాద్‌వర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన కార్యవర్గం ఎన్నిక

విజయపురం, జూలై 30 ప్రభాతవార్త: మండల కేంద్రమైన విజయపురంలో మంగళవారం సీపీఐ జిల్లా కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన 11 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా ఏసుపాదం, గౌరవ అధ్యక్షులుగా సుజాత, కార్యవర్గ సభ్యులుగా పరిమళ, లక్ష్మి, భువన, షీబా, మునిలక్ష్మి, ఏళుమలై, సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్య సాధనకు నిత్యం పోరాటం చేస్తామన్నారు.

విద్యార్థులకు శుభ తిది సహపంక్తి భోజనాలు

వడమాలపేట, జూలై 30 ప్రభాతవార్త: మండలంలోని పులియంగుంట, పిచ్చాటూరు జడ్పీ హైస్కూళ్ళలో మంగళవారం టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, ఎంఈవోలు హేమమాలిని, యుగంధర్‌రాజుల ఆధ్వర్యంలో విద్యార్థులకు శుభతిది సహపంక్తి భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళంగోవన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యాబోధనలకు అనుగుణంగా సరళీకృత అభ్యాసాలపై శిక్ష సత్తా కార్యక్రమాన్ని ప్రభుత్వ నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మునిశేఖర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, గోపి, బాలాజీ, ఆనంద్, గుండయ్య, శివయ్య, శ్రీనివాసులు, రాజా, రవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థులు...ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి

-ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితం నిర్వీర్యం
-తిరుపతి డిఎస్పీ రవిమనోహరచారి

తిరుపతిటౌన్, జులై 30ప్రభాతవార్త: ఆయుర్వేద వైద్యవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తమ జీవితాలకు బంగారుబాట నిర్మించుకోవాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో నడుచుకోవాలని తిరుపతి డిఎస్పీ కె.రవిమనోహరచారి సూచించారు. ఎవరికి ఏమీ ఊరకనే రాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి అత్యాశకు పోయి సైబర్‌నేరగాళ్ళ బాటలకు ప్రలోభపడి వ్యక్తిగత సమాచారం, ఆధార్,పాన్‌కార్డు అపరిచిత వ్యక్తులకు ఇవ్వరాదన్నారు. ¯అనవసరంగా కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు, వెస్టు సిఐ జయనాయక్, సెబ్ అధికారులు, మహిళ రక్షక్ పోలీసులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో కనిగిరి ఎంఎల్ఏ పూజలు

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆడికృత్తిక సందర్భంగా కనిగిరి శాసనసభ్యుడు కుటుంబసభ్యులతో కలసి పూజలు జరిపించుకున్నారు. ఎంఎల్ఏ ఉగ్రనరసింహారెడ్డి కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఎసి మల్లికార్జున్ ప్రసాద్ వేదపండితులు మేళతాళలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

అంబలిస్వామి అశ్రమంలో సుబ్రమణ్యంకి ప్రత్యేక అలంకారాలు

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన గొడ్డెరు ఒడ్డున అంబలి స్వామి ఓ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసారు. ఇక్కడ నోరులేని మూగజీవాలైన గోవులకు ఓ శాలను నిర్మించారు. గోవులు ఇచ్చే పాలను సామాజిక సేవలకు ఉపయోగిస్తున్నారు. కాగా అంబలి స్వామి గొడ్డెరు ఒడ్డున దేవస్థానం టూరిస్టు బస్టాండుకు సమీపంలో 'సుబ్రమణ్యం స్వామి ఆలయాన్ని' చక్కగా నిర్మించారు. మంగళవారం ఇక్కడ ప్రతిష్టించిన సుబ్రమణ్యం స్వామికి బాలమురళీకృష్ణ అనే అర్చకులు చక్కగా అలంకారం జరిపారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం

శ్రీకాళహస్తి రూరల్,జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రజాప్రతినిధులు పౌష్టికాహారాన్ని అందించారు. వారు సామాజిక సేవలో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. కొన్ని రోజులుగా మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధం నాయుడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం పంచాయతీ సర్పంచ్ డాక్టర్ నర్రాభార్గవి సారధ్యంలో నర్రాఅరుణమ్మ, బొల్లినేని కళావతి, పేరాల మునిరామయ్యల సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారంగా ఆపిల్,అరటిపండ్లు, ఖర్జూరం,తో తయారు చేసిన పాయసం, వడలు అందించారు. ఈ కార్యక్రమాల్లో గానగారి మునిబాబు దంపతులు పాల్గొన్నారు.

సుబ్రమహ్మణ్యస్వామికి ప్రత్యేకపూజలు

తొట్టంబేడు, జూలై 30 ప్రభాతవార్త: ఈఏడాది ఆడికృత్తిక రెండు రోజులు పాటురావడంతో భక్తులు విజ్ఞానగిరికి పోటెత్తారు. మంగళవారం సుబ్రమణ్యస్వామికి విశేషం కావడంలోపలువురు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మంగళవారం పట్టణానికి సమీపంలో ఉన్న బంగారమ్మకాలనీలో వెలసిన శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఉదయం నుంచి అర్చకులు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంరణ చేపట్టారు. ఆలయ అర్చకులు ప్రసద్‌శర్మ భక్తులకు అర్చనలు చేపట్టి తీర్థప్రసాదాలు అందించారు.

కరుణీకసంఘంచే భక్తులకు మజ్జిగ పంపిణీ

తొట్టంబేడు, జూలై 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని కరుణీక సంఘం ఆధ్వర్యంలో ఆడికృత్తిక సందర్భంగా బాబుఅగ్రహారం వద్ద విచ్చేసిన భక్తులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లును మంగళవారం అందించారు. అంతేకాకుండా మహాశివరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందిం చామన్నారు. కార్యక్రమంలో ఎ.పాండురంగపిళ్ళై,టి.ప్రకాష్, రమేష్, రామచంద్రపిళ్ళై, చరణ్, మోహన్‌లతో పాలు కరుణీక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాల్లో భక్తులకు ప్రసాదాలు పంపిణీ

తొట్టంబేడు, జూలై 30 ప్రభాతవార్త : ప్రతి ఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో కన్నుల పండువగా జరిగే ఆడికృత్తిక మహోత్సవాలను ఈఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని కార్తీకేయసేవా సంఘం సారధ్యంలో విజ్ఞానగిరికి వచే ¯భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉదయం నుంచే అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ ఇఓ ఎన్‌విఎస్‌ఎన్‌మూర్తి సారధ్యంలో ప్రారంభించారు. సుమారు దర్శనానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు పులిహోర, చక్కెరపొంగలి, కేసరి, దద్దోజనం గుగ్గిళ్లు తదితర ప్రసాదాలను అందించారు. జై సుబ్రమణ్యేశ్వర స్వామి ట్రస్టు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వ రాలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముగస్వామికి విశేష అభిషేకాలు, అలంకరణ

తొట్టంబేడు, జూలై 30 ప్రభాతవార్త

ఎన్నడూ లేని విధంగా ఈఏడాది ఆడికృత్తిక రెండు పాటు వచ్చింది. దండాయుధ పాణికి ఓవైపు త్రిశూం, మరోవైపు దండాయుదంను ధరించి ఉంటాడు. మంగళవారం సుబ్రమణ్యస్వామికి విశేషం కావడంతో ఆడికృత్తికను పురస్కరించుకుని మండలంలోని చెన్నైరోడ్డులోని రిలయన్స్ పెట్రోలు బంకు సమీపంలో వెలసిన షణ్ముకస్వామి ఆలయంలో వెలసిన సుబ్రమణ్యస్వామికి ఆలయ పూజారి మహేష్‌శర్మ ఆధ్వర్యంలో విశేషపూజలు, అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. తొలుత స్వామివారికి కలశ స్థాపన చేయించి పాలు, పెరుగు, తేనె, పంచామృతం వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ పుష్పాలతో, అభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, కమిటీ సభ్యులు జగదీష్‌రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుంటే భక్తుల కోర్కెలు నెరవేరుతాయ న్నారు. కార్యక్రమాల్లో జయకుమార్, గిరిగౌడ్, హరినాయుడులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

షణ్ముఖ స్వామికి ప్రత్యేకాలంకారం

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త : ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో సోమవారం,ఆడికృత్తిక సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఆడికృత్తిక సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఏరా ¯పటు చేశారు. ఉదయం నుంచి షోడషాభిషేకాలు జరిపారు.ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేశారు. ఇక్కడ భక్తులకు విశేషంగా ప్రసాదాల పంపిణి చేశారు. ఆలయ పూజారులు స్వామివారిని సర్వాంగ సుందర్భంగా అలంకరించి దర్శనం కల్పించడంతోపాటు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

తిరుపతి డివిజన్

'భోగ భండారో' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-హథీరాంజీ బావాజీ ఆలయ ధర్మకర్త శివానాయక్

తిరుపతిరూరల్, జూలై 30 ప్రభాతవార్త: బంజరాల సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన 'భోగ భండారో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హథీరాంజీ బావాజీ ఆలయ ధర్మకర్త శివా నాయక్ కోరారు. 'భోగ భండారో' కార్యక్రమాన్ని ఈనెల 3న వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంజరాలు (సుగాలీలు) సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3గంటల నుండి 'భోగ భండారో' కార్యక్రమం ప్రారంభమైతుందని, స్థానిక బంజరాలతో పాటు జిల్లాలోని బంజరాలు అందరూ పాల్గొనాలని కోరారు. మంగళవారం శివా నాయక్ మీడియాతో మాట్లాడుతూ శ్రీహథీరాంజీ బావాజీ ఆలయ నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదని, తిరుపతిరూరల్ వేదాంతపురంలోని విద్యుత్‌నగర్‌లో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆధ్మాతిక బంజరాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సివిల్ రైట్స్ డేతోనే బలహీన వర్గాల ప్రజలకు న్యాయం

తిరుపతిరూరల్, జూలై 30 ప్రభాతవార్త: వెనకబడ్డ బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే 'సివిల్ రైట్స్‌డే'తోనే సాధ్యమని తిరుపతి అర్బన్ ఇన్‌చార్జి తహశీల్దార్ అశోక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి నగరములోని చెన్నారెడ్డికాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాల నుండి బడుగు బలహీన వర్గాలు అనర్హులుగా ఉండకుండా సివిల్ రైట్స్ డేను నిర్వహించి పథకాలను లబ్ది పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతినెల చివరివారంలో నిర్వహించి, ఈ కార్యక్రమంలో ఎస్సీ మోనటరింట్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ నరేంద్ర, డి.టి.రామచంద్ర, రేవతి, శశికళ పాల్గొన్నారు.

వైభవంగా సాగిన పుష్పపల్లకి సేవ

పాకాల, జులై 30 ప్రభాతవార్త : పాకాల మండలం ఊట్లవారిపల్లె ఆనందగిరిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్యం స్వామి 76 ఆడికృత్తిక ఉత్సవంలో భాగంగా స్వామి వారికి మంగళవారం మధ్యాహ్నం కల్యాణోత్సవం, అనంతరం సాయంత్రం ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. రాత్రి పుష్పపల్లకిలో స్వామివారు కుటుంబ సమేతంగా భక్తులకు అభయమిచ్చారు. ఉభయదారులు శకుంతల సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఈవో ఉషారాణి, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శర్మ మంత్రోచ్చారణల నడుమ స్వామి వారి ఊరేగింపు ఆద్యంతం పురవీధుల్లో వైభవంగా సాగింది.

నెమలి వాహనంపై శ్రీసుబ్రమణ్యస్వామి

చంద్రగిరి, జూలై 30 ప్రభాతవార్త: శ్రీవళ్ళీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి వారు తన నెమలి వాహనంపై గ్రామవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మొక్కల వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఆర్.శివకుమార్ శర్మ (శైవాగమ పండితులు) పుట్టాలమ్మ గుడిలో ఆడికృత్తికను పురస్కరించుకుని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బంగారు ఆభరణాలతో విశేష అలంకరణలతో నెమలి వాహనంపై అధిష్టింపజేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారతులు సమర్పించారు.

రెండవ రోజుకు చేరిన తిరువాడిపుర ఉత్సవం

నారాయణవనం, జూలై 30 ప్రభాతవార్త : ఆడినెలలో ప్రారంభమయ్యే ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవాలు మంగళవారం సాయంత్రం నుంచి రెండవ రోజు ఘనంగా జరిగింది. నారాయణవనం పంచాయతీలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో కొలువుదీరిన ఆండాల అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం 10 రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం జరుగుతుందని టిటిడి అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రం అమ్మవారిని తిరుచ్చివాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణపై ఇంటింటి సర్వేలో వైద్యాధికారులు

నారాయణవనం, జూలై 30 ప్రభాతవార్త : కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం కోసం మంగళవారం మండలంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కుష్టు, క్షయ వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, స్థానిక డాక్టర్ దర్శిత్‌రాజ్, డాక్టర్ రాగసుధ తదితరులు జాతీయ కుష్టు వ్యాధి నివారణ వారోత్సవల్లో భాగంగా రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై వివరించారు. ఈనెల 18నుంచి పక్షం రోజుల పాటు కుష్టు వ్యాధిపై సర్వే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రోగులు ఎంసిఆర్ చెప్

అరగొండలో వైభవంగా ఆడికృత్తిక వేడుకలు

తవణంపల్లె, జూలై 30 ప్రభాతవార్త: మండలంలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభువనేశ్వర కుమారస్వామి దేవ స్థానంలో మంగళవారం ఆడికృతిక ఉత్స వాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త ఆలయ ధర్మకర్త పద్మవి భూషణ్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భరణి వేడుకలు నిర్వహించగా, మంగళవారం ఆడికృత్తిక వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం స్వామి అమ్మవార్ల మూలవిరాట్‌లకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే స్వామి, అమ్మవార్లను అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అదేవిధంగా అర్ధగిరి రోడ్డు వద్దనున్న శ్రీహరోహర స్వామీజీ సమాధి వద్ద కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తుల కాలక్షేపం నిమిత్తం ప్రముఖ కళాకారులచే హరికథలు, భక్తి సంకీర్తనలు, చెక్కభజనలు, కోలాటాలు వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అపోలో మెడికల్ కాలేజ్ ఇన్‌చార్జి నరేష్‌కుమార్‌రెడ్డి అరగొండ అపోలో హాస్పిట్ ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి, ధనుంజయ, నిర్వహకులు సందీప్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, మురుగ తదితరులు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

కన్నుల పండువగా... శ్రీసుబ్రమణ్యస్వామి వారి కల్యాణం

సదుం, జూలై30 ప్రభాతవార్త : సదుంలోని రేగల్లు రోడ్డులో శ్రీజైసీతారామ ఆశ్రమంలో వెలసిన శ్రీవళ్లీదేవసేనసమేత సుబ్రమణ్య సా స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీవళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారి కల్యాణోత్స వం కన్నుల పండువగా నిర్వహించారు. ఆడికృత్తిక మహోత్స వాలలో బాగంగా ఆలయంలో మంగళవారం కృత్తిక కావళ్లు చెల్లించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ కావడులతో మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వహకులు సాయంత్రం కల్యాణోత్స వం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు, తలంబ్రాలు అందజేశారు. సి.మలరెడ్డి, సునంద దంపతులు,వి.చంద్రశేఖరరెడ్డి, గోవిందమ్మ, వి.పురు షోత్తంరెడ్డిలు ఉభయదారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ సహదేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు కమ్మిరెడ్డి, రవీంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, కువైట్‌హరినాథరెడ్డి, శంకరయ్య, మురళి, శ్రీధర్, సుబ్రమణ్యం, డాక్టర్ విజయకుమారి, పెద్దిరెడ్డి వేణు గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు విజయకుమారి, ఆనంద, యండపల్లె మనోహరరెడ్డి, కె.భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సదుం పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు వరుస క్రమాలను క్రమబద్ధీకరించారు.

హరోం హరా మురుగా...

రెండోరోజు కుమారస్వామికి... కావళ్ళ సమర్పణ

శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని విజ్ఞాన గిరిపై జరుగుతున్న మురుగన్ బ్రహ్మోత్స వాల్లో సందర్భంగా మంగళవారం సాయంత్రం వరకు పట్టణం నుంచే కాకుండా ఇతర గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారు హరోం.హర..మురుగా..షణ్ముగా, వేలాయుధా, కార్తికేయ చెంగల్వరాయ, తిరుత్తణివాసా అన్న నామస్మరణలతో విజ్ఞానగిరి మారు మ్రోగింది. ఉత్స వాల్ని శ్రీకాళహస్తీశ్వరాల యంలో చెంగల్వరాయ స్వామి బ్రహ్మోత్స వాలుగాను, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో మహోత్స వాలుగా నిర్వహిస్తున్నారు. భక్తులు మదినిండా భక్తి భావం, భక్తి పారవశ్యంతో భుజంపై కావడి, శుభం జరగాలనే ఆకాంక్షతో పసుపు బట్టలు ధరించిన భక్తులు తరలి వచ్చారు. ఎటు చూసినా కావళ్ళతో 'హరోంహర'అంటూ మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులు కల్గిన వారు పంబజోళ్ళ మోతలతో కావళ్ళను తీసుకొని కుమారస్వామి దర్శించుకున్నారు. తమిళనాడు సరిహద్దుల్లో గల శ్రీకాళహస్తిలో తమిళ సంప్రదాయాలు, సంస్కృతికి ఎంతో ప్రాధాన్యత ఉంది. నారదపుష్కరణిలో ఓవైపు తలనీలాలు సమర్పించి విజ్ఞానగిరి వెళ్ళి స్వామివారిని దర్శించుకుని మొక్కులుతీర్చుకున్నారు.

ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవు : కురుగొండ్ల

బాలాయపల్లి, జులై 30 ప్రభాతవార్త : తెలుగుదేశం ప్రభుత్వంలో ఎలాంటి కక్ష ఉండవని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. శాసన సభ్యులను కలిసి సమస్యలను వివరించి వినతి పత్రాన్ని ఏఐటియుసి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వేధింపులు మా ప్రభుత్వంలో జరగవని తెలిపారు. బాలాయపల్లి మండలంలో చిరు ఉద్యోగులపైన స్థానిక నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి తొలగింపుకు ప్రయత్నం చేస్తున్నారని ఇది చాలా అన్యాయమైన చర్య అని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, కె. రాధాకృష్ణలు అన్నారు. ఏ ఒక్కరిని మా ప్రభుత్వం తొలగించదని నేను మాట్లాడతానని ఏ చిరు ఉద్యోగిని తొలగించమని బాధితులకు భరోసానివ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు శాసన సభ సాక్షిగా రాష్ట్రంలో ఏ చిరు ఉద్యోగిపైన చర్యలు ఉండవని తొలగింపు అన్నలు జరగదని గత ప్రభుత్వం మాదిరిగా మా ప్రభుత్వం రాజకీయ కక్షపూరితంగా వ్యవహరించదని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లిలో ఇది తారా స్యాయికి చేరుతున్నదని ఇది సరైనది కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వెంకటగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, కల్లూరు జాన్, బాలాయపల్లి, సుబ్రమణ్యం గ్రామం, ఇరుగువాణి, మన్నూరు గ్రామం జి. మాధవి, నిండల్ గ్రామం నుండి టి. మమత, అలిమిలి గ్రామం నుండి టి. అజరతమ్మలు కలిసిన వారిలో ఉన్నారు.

హోటళ్ళలో రెండు చెత్తబిన్లు తప్పనిసరి

-హోటళ్ళు సబ్‌లీజ్‌కు ఇవ్వొద్దు -టిటిడి ఈఓ శ్యామలరావు ఆదేశం

తిరుమల, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి: కొండపై ఉన్న హోటళ్ళు, జనతాక్యాంటీన్లలో తడి,పొడి చెత్తను వేర్వేరుగా చేసి రెండు చెత్తబిన్లను తప్పనిసరిగా ఉంచాలని టిటిడి ఈఓజె. శ్యామలరావు ఆదేశించారు. తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం లో, నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో పలు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఓలు వీరబ్రహ్మం, గౌతమితో కలసి హోటల్ లైసెన్స్ పొందిన వాళ్ళు వాటిని ఎటువంటి సబ్‌లీజ్‌కు ఇవ్వరాదని ఆదేశించారు. పెద్ద, జనతా హోటళ్ళు తప్పనిసరిగా తమ హోటళ్ళ పేర్లను ప్రదర్శించాలని సూచించారు.

త్వరలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం : మేయర్ డాక్టర్

తిరుపతి కార్పొరేషన్, జులై 30 ప్రభాతవార్త : తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్ సంబంధించి మల్లయ్యగుంట కట్ట వద్ద మంగళవారం ఉదయం మేయర్ అధికారులతో కలిసి డివిజన్‌లో పరిశీలించారు. 27వ డివిజన్ మహిళలు తాగునీరుకి, బోరులు నుండి మంచినీళ్లు, కుళాయిల ద్వారా వచ్చే నీరు సరిపడా నీళ్లు రావడం లేదని, బోరు మోటర్లు మరమ్మత్తులు చేసి త్రాగునీటి ఇబ్బందిగా ఉందని వాటిని మరమ్మతులు చేసి త్రాగు నీరు సరఫరా జరిగేటట్లు చేయాలని అలాగే ఇంటి సమీపంలో ఖాళీ స్థలంలో పిచినచ మొక్కలు విపరీతంగా పెరిగిపోయి ఉన్నందున అక్కడ, చెత్తా, చెదారంతో ఇబ్బందిగా ఉందని, కాలవల్లో చెత్తను తొలిగించాలని మేయర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మంగళవారం ఇంజనీరింగ్, హెల్త్ అధికారులతో కలిసి మేయర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ బోరు మరమ్మత్తులు రేపటి లోపు చేయించాలని, పాడైపోయిన పాత పైపులైన్లు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని త్రాగునీరు ఇబ్బంది పడకకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. పారిశుద్ధ్యం పైన పెద్ద కాలువల్లో ఎప్పటికప్పుడు పూడికలు తీయించాలని, చిన్న కాలువల్లో చెత్తాచెదారం తీయించాలని కాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, ప్రతి రోజు దోమలు వ్యాపించకుండా పిచికారి చేయించాలని ఆదేశించారు. మేయర్ వెంట నగర పాలక ఇంజనీర్ చంద్రశేఖర్ డిఈలు నరేంద్ర రాజు, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది గోపాల్ కృష్ణ, పల్లవి, పావని, డివిజన్ నాయకులు చింత రమేష్ యాదవ్, గజేంద్ర, మునికృష్ణ, భాష, శివ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి : మాజీ ఎంపి

గూడూరు, జులై 30 ప్రభాతవార్త : ఎస్సీ కార్పొరేషన్‌ను వెంటనే ప్రారంభిం చాలని మాజీ ఎంపి చింతామోహన్ డిమాండ్ చేశారు. గూడూరు ఆర్డివో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి చింతామోహన్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొ రేషన్లను ఇందిరాగాంధీ హయాంలో ప్రారంభిం చామని నేడు అవి మూతపడ్డాయన్నారు. వైసిపి హయాంలో ఎస్సీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశార న్నారు. దుగ్గరాజ పట్నం ఓడరేవు నిర్మాణాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. దుగ్గరాజపట్నం ఓడరేవు నిర్మాణానికి ప్రధాన శత్రువు ఆదాని అన్నారు. దుగ్గరాజపట్నం ఓడరేవు నిర్మాణం జరిగితే ఆదానికి ఆదాయం తగ్గుతుందన్న భయం ఏర్పడిందని తెలిపారు. దేశంలో ఆధాని ప్రైవేటు పోర్టులను కొనుగోలు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేశారు. ఇండియా కూటమికి జగన్మోహన్ రెడ్డి అవసరం ఏ మాత్రం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డిని సొంత చెల్లి ప్రతిరోజు విమర్శలు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో జగన్మోహన్ రెడ్డి చేసిన ధర్నాకు మోడీ పర్మిషన్ ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డిని మోడీనే ఇండియా కూటమి వద్దకు పంపారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రామకృష్ణ రావు, పూల చంద్రశేఖర్, నాగభూషణం, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక అభిషేకాలు

తిరుపతితౌన్, జులై 30ప్రభాతవార్త: ఆడికృత్తిక పర్వదినం పురస్కరించుకుని మంగళవారంఉదయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కొలువైన వళ్లీదేవసేన సుబ్రమణ్యస్వామికి విశేష అభిషేకాలు జరిగాయి. సాయంత్రం వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామిఉత్స వర్లు తిరువీధి ఉత్స వంలో భక్తుల నుండి కర్పూర హారతులు అందుకున్నారు.

శాకాంబరి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరిదేవికి ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని శాకాంబరి అలంకారం చేసి మంగళవారం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ అలంకారానికి దాతలుగా శ్రీకన్యకా పరమేశ్వరి వాలంటీర్ల సంఘం కమిటీ, అలంకార రూపకల్పన లలితాంబ క్రియేటివ్ క్రాఫ్ట్స్ వారు చేపట్టారు. అలవల జ్యోతిలక్ష్మి, వారి బృందం అమ్మణ్ణికి శాకాంబరి అలంకారం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ కార్యక్రమంలో దుర్గి రమేష్, కాకి శ్రీరామమూర్తి, పి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపన పనులు వేగవంతం చేయాలి : గాలి భానుప్రకాశ్

పుత్తూరు, జూలై 30 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనువైన సదుపాయాలు, పరిస్థితులు వున్నాయని ఇటీవల ఎమ్మెల్యే భానుప్రకాశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్‌ను కలిసి వివరించారు. ఆ మేరకు పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాలతో ఎపిఐఐసి అధికారులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి పరిశ్రమల స్థాపనకు అందుబాటులో వున్న భూమి, ఇతర విషయాలను వివరించారు. పరిశ్రమలకు అవసరమైన భూములను త్వరితగతిన అభివృద్ధి చేసి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నాగరాజ, డిప్యూటీ జనరల్ మేనేజర్ భార్గవి, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఇంకా అధికారులు సంజీవరాజు, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో ఆడికృత్తికను పురస్కరించుకొని దేవస్థానం ప్రాంగ ణంలో వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు పెల్లేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

సొంత గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : విజయ్‌బాబు

పుత్తూరు, జూలై 30 ప్రభాతవార్త : తన సొంత గ్రామమైన చినరాజుకుప్పం అభివృద్ధికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు తెలిపారు. మంగళవారం చినరాజుకుప్పం అంగన్‌వాడి కేంద్రానికి స్టీల్‌ప్లేట్లు, గ్లాసులు, ఒక గ్యాస్ స్టవ్ ఉచితంగా అందించారు. అలాగే స్థానిక పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పరమేశ్వరమంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీ నాయుడు, టిడిపి నాయకులు పోతుగుంట రమేష్, దాసరి విజయ్‌చౌదరి, అంగన్‌వాడి టీచర్ భారతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయనాగు, ఉపాధ్యాయుడు లోకనాథం, చిన్నరాజుకుప్పం మాజీ సర్పంచ్ కృష్ణమందడి, గ్రామస్తులు బొల్లిని ధనంజయులునాయుడు, చినపాప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సార్లూ... ఇలాగైతే రోగాలు ఎందుకు రాదు..

ఫాగింగ్‌కు నోచుకోని వైనం-గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం

నారాయణవనం, జూలై 30 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు చెత్తలేని గ్రామాలను తయారు చేయాలని అనేక రకాల కార్యక్రమా లను చేపడుతున్నప్పటికి ఆచణరలో మాత్రం అధి సాధ్యంకావడం లేదు. ప్రభుత్వాలు మాత్రం చెత్తలేని గ్రామాలతో రోగాన్ని దూరం చేయ వచ్చని భావిస్తూ స్వచ్ఛభారత్‌లో భాగంగా అన్ని గ్రామ పంచాయ తీల్లోను డంఫింగ్‌యార్డులను (బృందా వనం) నిర్మించారు. ఇదే సమయంలో చెత్తను సేకరించడానికి రిక్షాలను కూడా అందించారు. అయితే నారాయణవనం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లోను పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. గ్రామాల్లోని వీధుల్లో నిర్మించిన మురికికాలువలకు కాలం చెల్లడంతో కొన్ని పూడిపోవడం, మరికొన్ని మురికికాలువల్లో మురికినీరు, చెత్తకుప్పలతో నిండిపోవడంతో చివరకు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై ప్రవహించే మురికినీటిపైనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇకపోతే కంపు కొట్టడడంతో పాటు దుర్వాసన వెదజల్లుతున్నది. దోమల ఉత్పత్తి చెందితే ప్రజలకు రోగాలు ఖాయమని చెబుతున్నారు. గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదు. మురికికాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లడంతో పాటు ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికై మండల స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తాతయ్యగుంట అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్

తిరుపతి కార్పొరేషన్, జులై 30 ప్రభాతవార్త : తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని నగర మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం దర్శించు కున్నారు. అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేసారు.

ఎస్సీ...ఇటు చూడండి కాస్తా!

లీలామహల్ కూడలిలో రాంగ్ సిగ్నల్

తిరుపతినగరంలో ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు ఎస్సీ లంకెల సుబ్బరాయుడు రంగంలోకి దిగారు. సరిగ్గా ఇదేసమయంలో నిత్యం ఎంతో రద్దీగా ఉండే ప్రధాన కూడలి లీలామహల్ జంక్షన్‌లో అలిపిరి నుండి ఆర్టీసి బస్టాండ్ వైపుకెళ్ళే వాహనాలకు దారిచూపాల్సిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్ క్రిందకు జారిపోయింది. వాహనదారులకు తప్పుదారి చూపించేలా మారింది. యాత్రికులు దారి తప్పకుండా ఈ లైట్లను సరిచేయాలి మరీ.

ప్రభాతవార్త-తిరుపతి

ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యంతో...పరుగులు తీసిన సిబ్బంది

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నాలుగు రోజులు గా జరుగుతున్న ఆడికృత్తిక మహోత్స వాలలో మున్సిపాలిటి ప్రత్యేక పారిశుద్ధ్య జాగ్రత్తలు తీసుకున్నారు. దేవస్థానంకు సంబ ంధించిన పారిశుద్ధ్య కార్మికులున్నా మున్సి పల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆవారం నుంచి మంగళవారం వరకు ఆడికృత్తిక సందర్భంగా పట్టణానికి వేలాది మంది జనం వచ్చారు.అయితే ఎక్కడా కాగితంముక్క కనబడకుండా తన సిబ్బంది ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. నాలుగు మాడావీధుల్లోనూ. కుమారస్వామి కొండ పరిసరాల్లో పారిశుద్ధ్యంపై మున్సిపల్ సిబ్బంది చూపిన చొరవ అభినందనీయం. నాలుగుమాడావీధుల్లో ప్రతి రోజూ ఉత్స వానికి ముందు మున్సిపల్ సిబ్బందితో కమిషనర్ రమేష్‌బాబు ఆదేశాలతో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాసులు వారి సిబ్బందిచే పారిశుద్ధ్యం నిర్వహించారు.అలాగే మేస్త్రీ శ్రీకాంత్ పర్యవేక్షణలో మున్సిపల్ కార్మికులు ఆలయానికి వచ్చే విఐపిలు మెచ్చుకునే రీతిలో పారిశుద్ధ్య పనులు చేపట్టి పలువురి ప్రశంసలందు కున్నారు. ఆడికృత్తిక సందర్భంగా చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. జనం మెచ్చుకునే విధంగా బ్లీచింగ్ క్లీనింగ్, మంచినీటి సరఫరా నిర్వహించారు.

రుయా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పట్టించుకోండి



తిరుపతి హెల్త్, జులై 30 ప్రభాతవార్త : రుయా హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రుయా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణని ఏటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజ, ఎన్‌డి రవి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నరసిం హులు, మహేంద్రలు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నగర తిరుపతి ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేంద్రలు మాట్లాడుతూ రుయా హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను గతంలో మీకు అనేక సార్లు తెలియపరిచామని అందుకు మీరు కూడా కొన్ని చర్యలు కూడా తీసుకున్నారు. కాంట్రాక్టర్‌కు ఆదేశాల కూడా ఇవ్వడంజరిగిందని అందుకు పారిశుద్ధ్య కార్మికులు చాలా సంతోషాన్ని తెలియజేసారు. కొన్ని సమస్యలు పరిష్కారం అయినా ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదని అలాగే ఇంకా కొన్ని సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారంకు తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మరోమారు పెద్ద ఎత్తున పోరాటాలకు దిగాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు రాజా, రవి, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, మహేంద్ర, పారిశుద్ధ్య కార్మికులు పార్వతి, రమాదేవి, లత, రమణమ్మ, కుప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువల్లో నీరు నిలవకుండా చెత్త తొలగించండి : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జులై 30, ప్రభాతవార్త : నగరంలోని చిన్న, పెద్ద మురుగు కాలువల్లో చెత్తను తొలగించాలని హెల్త్, ఇంజినీరింగ్ అధి కారులను కమిషనర్ నారపు రెడ్డి మౌర్య ఆదేశిం చారు. మంగళవారం తెల్లవారుజాము నుండి నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పను లను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో అక్కడక్కడ కాలువల్లో ఉన్న చెత్తను చూసి వెంటనే తొలగించాలని అధికారు లను ఆదేశించారు. అలాగే జివిపి పాయింట్లు లేకుండా శుభ్రం చేయాలని హెల్త్ ఆఫీసర్‌కు సూచిం చారు. ముందుగా నగరంలోని లీలామహల్, స్మశానం కూడలి వద్ద గల మాస్టర్ వద్ద ఉద్యోగుల ముఖ్య ఆధారిత హాజరును పరిశీలించారు. వినాయక సాగర్ వద్ద గల చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి, నిర్వహణా విధానాన్ని తెలుసుకున్నారు. అక్కడ నుండి నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నాయని, నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. నగరంలో ఎక్కడా కూడా వర్షపు నీరు నిల్వకుండా చూడాలన్నారు. హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుని నగరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రీలు, సెక్రటరీలు తదితరులు ఉన్నారు.